తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
06, మే, 2026

## కోహెడలో మన పోలీస్ - మన ఊరు

**- హాజరైన సిద్దిపేట సిపి రష్మి పెరుమాళ్ ఐపిఎస్**

**కోహెడ మే 05 (జనంసాక్షి):** మన పోలీస్ – మన ఊరు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ఐపీఎస్ సందర్శించారు. జిల్లా ప్రజలకు పోలీసులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన “మన పోలీస్ – మన ఊరు” కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, ఐపీఎస్ సందర్శించారు. గ్రామానికి విచ్చేసిన సీపీని గ్రామ మహిళలు కోలాటాలతో, కళాకారులు డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా సీపీ పలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో పరిధిలో ఏర్పాటు చేసిన 30 సిసిటివి కెమెరాలను, సిసిటివి కెమెరాలను సీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.పి. సందర్శించి . నిబంధనలు అలాగే మాదకద్రవ్యాల వ్యతిరేకత థీమ్‌తో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించారు. ఆ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. అన్ని గ్రామాలకు వాలీబాల్ కిట్టు అందచేత చేశారు. పోలీస్ బృందం, గ్రామ యువత మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం ఒగ్గు కళాకారుల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై కథా




రూపంలో అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై పాటల ద్వారా వివరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏప్రిల్ 1న ప్రారంభమైన ‘మన పోలీస్ –మన ఊరు’ కార్యక్రమం విజయవంతంగా కొన సాగుతోంది అని అన్నారు. పోలీసులు అంటే బయట వ్యక్తులు కాదు, మన పోలీస్ అనే భావన ప్రజల్లో కలగాలి.” గ్రామంలో ఏ చిన్న సమస్య తలెత్తినా నిస్సంకోచంగా పోలీసులను సంప్రదించాలి. పిల్లలు తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకపోవడం, డ్రగ్స్, మద్యం అలవాట్లు వంటి సమస్యలపై మాకు వినతులు వస్తున్నాయి. వీటన్నింటికీ గ్రామస్తులతో కలిసి పరిష్కారం కనుగొంటాం. మూస పద్ధతిలో కాకుండా ఒగ్గు కథలు, పాటలు మరియు వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు, మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని నమ్ముతున్నాం. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించాలని చూస్తున్నామని, గ్రామ పెద్దలు యువత దారి తప్పకుండా చూసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీపీ గారు విజ్ఞప్తి చేశారు . తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని కోరారు

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ ఎ ఆర్ సుభాష్ చంద్రబోస్, స్థానిక ఏసిపి సదానందం, స్థానిక హుస్నాబాద్ సి ఐ శ్రీను, స్థానిక ఎస్ఐ , కోహెడ ఎస్సై అభిలాష్ పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్లైన్ లికేజ్ పట్టించుకోని అధికారులు



**మెదక్ మే 5 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా హవేలీ ఘణపూర్ మండలంలోని శమ్నాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ కావడం వల్ల నీళ్లు సరిగ్గా రావడం లేదు అంత మురికినీళ్లుగా వస్తున్నాయి. ఈ లీకేజీ గత 15 నుంచి 20 రోజుల నుండి పైపులు పలిగిపోయి లీకేజీ అయినా గాని మిషన్ భగీరథ ఏఈ కానీ డిఇ, కానీ 15 నుంచి 20 రోజుల నుండి ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ఇలాగా మిషన్ భగీరథ పైపులు మా గ్రామంలో మూడు స్థలాల దగ్గర పైపులు పలిగిపోయి లీకేజ్ కావడం జరుగుతుంది.కాబట్టి తక్షణమే మిషిన్ భగీరథ ఏఈ డిఇ,లు తక్షణమే స్పందించి వెంటనే లీకేజీ చేయకపోతే గ్రామంలో నీళ్ల కొరాత ఎక్కువగా ఉంటుందని అలాగే ఈ ఎండాకాలంలో నీళ్లు సరిగ్గా రాక శమనాపూర్ గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి లీకేజ్ అయిన దగ్గర లీకేజీ చేయమంటే మేము చేయము అని మిషన్ భగీరథ కు సంబంధించిన వారు చెప్పడం జరుగుతుంది.తక్షణమే అధికారులు వారిపై చర్య తీసుకుని స్పందించి ఎక్కడైతే పైప్లైన్ పగిలిపోయి లీకేజీ అవుతున్నదో అక్కడ వెంటనే రిపేర్ చేసి మంచినీళ్లు ట్యాంకులోకి అందించాలని లేని పక్షాన నీళ్లు రాకపోతే గ్రామస్తులతో ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది.

## మనోహరాబాద్‌లో పరిశ్రమలున్న నోచుకోలేని ఫైర్ స్టేషన్

**- మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ పిసిబి కార్మిక కార్యాలయాలను తక్షణమే ఏర్పాటు చేయాలి**
**- ఏ సమయంలో అగ్నిమాపకాలు సంభవిస్తాయన్న భయభ్రాంతులతో కార్మికులు**
**- తెలంగాణ ఫైర్ సర్వీస్ యాక్ట్ 1999 నిబంధనల ప్రకారం ప్రకారం ఏర్పాటు చేయాలి**
**- ప్రభుత్వానికి పరిశ్రమల అభివృద్ధి ముఖ్యం కార్మికుల పరిశ్రమల సంక్షేమం భద్రతపై నిర్లక్ష్యం ఎందుకు?**

**మనోహరాబాద్ మే5 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో పరిశ్రమలున్న పారిశ్రామిక వాడగా గణనీయంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అత్యంత సమీపంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉన్నప్పటికీ నోచుకోలేని ఫైర్ స్టేషన్ మనోరబాద్ పరిశ్రమల వైపు కన్నెత్తి చూడని కార్మిక శాఖ మనోహరాబాద్ లో అత్యధికంగా భారీ సంఖ్యలో పరిశ్రమలు ఉన్నప్పటికీ వాటికి సరిపడా సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పరిశ్రమలలో ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకునే అధికార బృందం కరువైందని తూతూ మంత్రంగా పరిశీలన చేసి చేతులను దులుపుకునే పరిస్థితులు నెలకొంటున్నాయని పరిశ్రమలో ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో కార్మిక సంఘాలు అనేకసార్లు ఉద్యమాలు చేసి ప్రమాదాలకు గురైన కార్మికులకు న్యాయం జరిగే విధంగా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చిన ఎన్నో సంఘటనలు కార్మిక సంఘాలు ఉవ్వెత్తున పోరాటాలు చేపట్టాలి కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల పక్షాన ఉద్యమాలు చేసిన తరుణంలోనే అధికారులు కొంతైనా స్పందించే పరిస్థితులు నెలకొన్నప్పటికీ లేదంటే పరిశ్రమ యజమాన్యాలకు కొమ్ము కాస్తూ వత్తాసు పలుకుతు కార్మికులకు అన్యాయం జరిగే పరిస్థితులు ఉన్నాయి గతంలో కాలకల్ కొండాపూర్ తదితర గ్రామాల్లో పరిశ్రమలలో అనేకసార్లు ప్రమాదాలు చర్య కార్మికుల మృత్యువాత పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి కార్మికుల పక్షాన సిఐటియు ఉద్యమాలు చేయడంతో వారి కుటుంబాలకు పరిశ్రమల యాజమాన్యం నుండి రావాల్సిన పూర్తి నష్టపరిహారాలను అందజేసే విధంగా నాయకులు చివర వరకు పోరాడేవారు మండలంలో పరిశ్రమలను ఏర్పాటు చేసినప్పటికీ పరిశ్రమలకు అందుబాటులో ఉండాల్సిన ఫైర్ స్టేషన్ లేకపోవడం గమనార్హం పరిశ్రమల్లో ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే పూర్తిగా కాలి బూడిద అయిన తర్వాత దర్శనమిస్తున్న ఫైర్ ఇంజన్లు పరిశ్రమలున్న మనోహరాబాద్ లో ఫైర్ స్టేషన్ కు నోచుకోలేకపోయింది కానీ నర్సాపూర్ లో మాత్రం ఏర్పాటు చేశారు దీని యొక్క ఆంతర్యం ఏమిటి? కార్మిక అధికారి యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవాలి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు తప్పనిసరి అని తెలిసి కూడా అధికారులు పై అధికారులకు సమస్య గురించి తెలియజేయకపోవడం నిర్లక్ష్య వైఖరి ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వలస వచ్చిన కార్మికులు పరిశ్రమల్లో విధులు నిర్వహించడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారు ప్రభుత్వానికి పరిశ్రమల అభివృద్ధికి ముఖ్యం అంటూనే కార్మికుల పరిశ్రమల సంక్షేమం భద్రతపై నిర్లక్ష్యం ఎందుకు? ముప్పిరెడ్డి పల్లిలో గతంలో ఆటో పరిశ్రమలో అగ్నిప్రమాదం సంబంధించి పలు ఆటోలు సైతం అగ్ని ప్రమాదానికి గురయ్యాయి దానితో కంపెనీకి ఎంతో నష్టం వాటిల్లింది ముఖ్య కారణం ఫైర్ స్టేషన్ లేకపోవడమే పరిశ్రమలో అగ్ని ప్రమాద సంభవించి పూర్తిగా దగ్ధమైన నర్సాపూర్ లోని ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించి ఫైర్ ఇంజన్ దర్శనమిచ్చే సమయానికి పరిశ్రమ పూర్తిగా బూడిద పాలయింది జరగాల్సిన నష్టం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మండలంలో ఫైర్ స్టేషన్ సత్వరమే. ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఫైర్ స్టేషన్ ఏర్పాటుతో జరిగే అగ్ని ప్రమాదాలను త్వరగా అడ్డుకొని నష్టాన్ని జరగకుండా నిలిపివేసే మార్గదర్శ



కాన్ని ఏర్పాటు చేయాలి మండల ప్రజలు కార్మికులు తదితరులు కోరుతున్నారు పరిశ్రమల నుండి పెద్ద ఎత్తునవెదజల్లడంతో వెదజల్లడంతో ప్రజలు అనేక అవస్థలకు గురవుతున్నారు మండలంలో ఫైర్ స్టేషన్ ఏసిబి కార్మిక యంత్రాంగం కార్యాలయాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు తెలంగాణ ఫైర్ సర్వీస్ యాక్ట్ 1999 నిబంధనల ప్రకారం ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలి మండలంలో అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉన్నప్పటికీ అగ్గిమాపక సేవలకు నోచుకోలేని పరిశ్రమలు కార్మికులు వేసవికాలంలో తరచుగా పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు ప్రతి సంవత్సరం వేసవికాలంలో భానుడి భగభగ మండిస్తున్న వేడికి పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు మండలంలో ఫైర్ స్టేషన్ అత్యంత అవసరమని తెలిసి కూడా కంపెనీ యజమాన్యాలు ప్రభుత్వ అధికారులకు నివేదిక సమర్పించక లేకపోవడం కారణాలేంటి నివేదిక సమర్పించిన అధికారుల నిర్లక్ష్యమా కంపెనీ చట్టాల్లో కంపెనీకి అన్ని నిబంధనలు అవసరమైనప్పుడు పరిశ్రమలకు కార్మికులకు ఫైర్ స్టేషన్ అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఉండదా సత్వర కాలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేస్తున్నారు

## ఈనెల 10న చలో పరేడ్ గ్రౌండ్స్

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి**



**ఎర్రవల్లి, మే 5 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కోదండపురం గ్రామంలో బిజెపి పార్టీ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు తమ ప్రియతమ నేత పాలమూరు ఎంపీ శ్రీమతి డీకేఅరుణమ్మ ఆదేశాల పిలుపుమేరకు కోదండపురం గ్రామంలో బిజెపి పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి ఎర్రవల్లి మండలం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మన జిల్లాలోని 594 పోలింగ్ బూత్స్ లా నుండి ప్రతి పోలింగ్ బూత్ నుండి 15 నుండి 20 వరకు 10,000 మందికి తగ్గకుండా రావాలని వారు కోరారు జిల్లా నుండి ప్రత్యేకమైన రైలు. బస్సులు తుఫాన్లు ఉంటావని మరియు సొంత వాహనాల ద్వారా పెద్ద ఎత్తున రాగలరని కోరారు ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి గద్దెను ఎక్కి 30 నెలలు అయినా హామీలు అమలు చేయకుండా యువత మహిళలను. రైతులను బడుగు బలహీన వర్గాలను పెద్ద ఎత్తున మోసం చేస్తుంది అని వారు అన్నారు కాబట్టి వారు పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభకు రాగలరని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులు నరసింహా పరశురాం శివరామిరెడ్డి మహేష్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ కోశాధికారి రాముడు నరేష్ హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను దోచుకుతినడానికే కవిత కొత్త పార్టీ

- తెలంగాణ రక్షణ సేన కాదు, అది తెలంగాణ రాక్షస సేన
- ఆ పార్టీలో చేరిన వారందరూ ప్రజలను దోచుకుతినే రాక్షసులు
- అధికారంలో ఉన్న పదేళ్లు కవిత ఎందుకు మాట్లాడలేదు
- కాళేశ్వరంలో దోచుకుతింటున్నారని అప్పుడే ఎందుకు చెప్పలేదు
- ఇప్పుడు దోచుకుతినడానికే కొత్త పార్టీ పెట్టారు
- కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ కామెంట్స్



**రాజాపూర్, మే 5 (జనంసాక్షి) :** రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చర్ కల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన నూతన పార్టీ గురించి ఇలా మాట్లాడారు.

కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటు చేసిన పార్టీ తెలంగాణ రక్షణ సేన కాదని, అది తెలంగాణ రాక్షస సేన అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విమర్శించారు. జన్మనిచ్చి, జీవితాన్ని ఇచ్చిన తండ్రి మీదనే కొట్లాడుతున్న కవిత తెలంగాణ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాక్షస సేన పార్టీలో చేరిన వారందరూ ప్రజల్ని దోచుకుతినే రాక్షసులే అని హాట్ కామెంట్స్ చేసారు.

రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నాడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత మీద, ఆమె ఏర్పాటు చేసిన కొత్త రాజకీయపార్టీ మీద హాట్ కామెంట్స్ చేసారు. కల్వకుంట్ల కుటుంబానికి సంబంధించి ఇప్పుడు రెండు పార్టీలు అయ్యాయని, ఒక వైపు బీఆర్ఎస్, మరోవైపు టీఆర్ఎస్ పార్టీలుగా ఏర్పడ్డాయని చెప్పారు. కవిత కొత్తగా పెట్టిన పార్టీ పేరు ఏమిటని ఆరా తీసిన ఎమ్మెల్యేకి అక్కడున్న నేత ఒకరు కొత్త పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన అని చెప్పగా, అది తెలంగాణ రక్షణ సేన కాదది, తెలంగాణ రాక్షస సేన పార్టీ అంటూ అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కొత్త పార్టీ దేనికి అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. ‘ మీ నాయిన పదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఆ రోజు ఎందుకు కొట్లాడలేదు.. కాళేశ్వరంలో దోచుకుంటున్నారని ఎందుకు మాట్లాడలేదు..’ అని కల్వకుంట్ల కవితను సూటిగా ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ మాట్లాడకుండా, అధికారం పోయిన తర్వాత ఇప్పుడు తమదేమీ సాగడం లేదని, కొత్త పార్టీ పెట్టి ఆ పార్టీ పేరు చెప్పి ఫ్యాక్టరీల దగ్గర, ఇతరుల దగ్గర దోచుకోవచ్చని ఈ కొత్త పార్టీ పెట్టారా? అని నిలదీసారు. తెలంగాణ రాక్షస సేన పార్టీలో చేరిన వారందరూ కూడా రాక్షసులని, ప్రజలను దోచుకోవడమే వారి లక్ష్యమని విమర్శించారు. ఒక తండ్రి పిల్లలకు వారు కోరింది చేసి, వారికి జీవితాన్ని ఇస్తాడని, అలాంటి తండ్రి మీదనే కొట్లాడుతున్న కవిత తెలంగాణ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్, టీఆర్ఎస్ పార్టీలు పేద ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో పుట్టిన పార్టీలు కాదని, ప్రజలను దోచుకుతినడానికి పుట్టిన పార్టీలు మాత్రమేకానీ పేద ప్రజలకు న్యాయం చేసే పార్టీలు కావని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు.

## జిల్లాలో ఘనంగా ప్రారంభమైన ఖి.జి.పి.ఎల్. క్రికెట్ టౌర్నమెంట్

**- యువత క్రీడలలో ప్రతిభ కనబర్చాలి**

**- డిసిసి ఉపాధ్యక్షులు టి.సాయిచరణ్ రెడ్డి**





**ఖిల్లా ఘనపురం 5, మే, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక మినీ స్టేడియంలో మంగళవారం ఖిల్లా ఘనపురం ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక మండల కేంద్రానికి చెందిన యువకులు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు టి.సాయిచరణ్ రెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి టి.సాయిచరణ్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం సెలవులలో యువత క్రీడలలో ప్రావీణ్యం పెంచుకోవాలని గెలుపు ఓటమలు సమానంగా చూసుకొని యువత ముందుకు వెళ్లాలని అతి త్వరలోనే మినీ స్టేడియంకు శంకుస్థాపన చేయబోతున్నమని ఈ మినీ స్టేడియం మండల క్రీడాకారులు యువతకు వారివారి క్రీడలలో రాణించడానికి శిక్షణకు ఎంతో దోహదపడుతుంది అని అన్నారు, మినీ స్టేడియం ఏర్పాటు తర్వాత మండల స్థాయి ,జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువ ఉన్న సందర్భంగా ఈ టోర్నమెంట్ మ్యాచులు ఉదయాన్నే ప్రారంభించుకోవాలని క్రీడాకారులకు పాలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ జిల్లా సభ్యులు మూడవత్ రవి నాయక్,సింగల్ విండో వైస్ చైర్మన్ క్యామ రాజు, ఆగారం ప్రకాష్, లచ్చిరెడ్డి, క్యామ శ్రీరాములు, వార్డు సభ్యులు లింగ స్వామి, మహేందర్, పాలవది రాజు, యాదయ్య, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో బోనస్ జమ చేయాలి : సిఎంకు లేఖ



**నారాయణపేట మే 5 (జనంసాక్షి):** రైతుల ఖాతాలలో బోనస్ జమ చేయాలనితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సామజిక కార్యకర్త హెచ్.నర్సింహా లేఖ రాశారు. వడ్లు అమ్మిన రైతుల ఖాతాలలో వరి ధాన్యం డబ్బులు జమ చేశామని మంత్రులు అంటున్నారు ధాన్యం డబ్బులతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 బోనస్ కూడా జమ చేయాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి సీజన్లో వరి పంట వేసిన రైతులు చాలా నష్టపోయారని తెలిపారు. గత సంవత్సరం ఎకరాకు సగటు 30 బస్తాలా పంట పండితే ఈ సంవత్సరం 15 బస్తాలు కూడా రాలేదు అని తెలిపారు. ఈ ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్మితే 25,000 వచ్చాయని రైతులు అంటున్నారని తెలిపారు. పెట్టుబడి మాత్రం ఎకరాకు 30,000 వేలు అయ్యిందని పేర్కొన్నారు. రైతుకు పెట్టు బడి 5000 వేలు మీద పడ్డాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 బోనస్ ధాన్యం డబ్బులతో పాటు రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు.

## ఖిల్లా లో నూతన హిందూ సమ్మేళనం మండల కమిటీ ఏర్పాటు



**ఖిల్లా ఘనపురం,5,మే,(జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక బజారు రావి చెట్టు ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మండల శాఖ నాయకుల అద్వర్యం లో మంగళవారం ఆర్ ఎస్ ఎస్ శతబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ మాసం 11 తేదీన స్థానిక పద్మశాలి కళ్యాణ మండలంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అనంతరం హిందూ సమ్మేళనం మండల కమిటీని మండలస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు హిందూ సమ్మేళనం మండల అధ్యక్షులుగా బెస్త శ్రీను, ఉపాధ్యక్షులుగా విప్పటూరి విక్రం పోలిశెట్టి శ్రీనివాసులు, కార్యదర్శిగా పాలవాది రాజు, సహాయ కార్యదర్శిగామ్యాతరి శివశంకర్, దీర్ఘాయువు, రామచంద్రయ్య, కోశాధికారి ఆంజనేయులు, సోషల్ మీడియా ఇన్చార్జులు హనుమంతు, రమేష్ కేశవులు, కార్యవర్గ సభ్యులు కొరిగేల గోపాల్ కుసుమ ,గీత, చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షులు బెస్త శ్రీను మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ శతాబ్దం ఉత్సవాలను ఈ మాసం 11వ తేదీన సోమవారం ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అని ఇట్టి కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బెస్త శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్, ఎస్.నరేష్, రామ్ చందర్, రమేష్, నరసింహ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు

**- కోర్టుకు హాజరైన అఖిలపక్ష నాయకులు**



**చేర్యాల మే05 (జనంసాక్షి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చేర్యాల పట్టణంలో మత్తడి భూమిని ఆక్రమించి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడంతో ఆ మత్తడి భూమిని రక్షించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో చేసిన పోరాటంలో అక్రమంగా బనాయించిన కేసులలో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల పక్షాన పశువుల అంగడి స్థలం కాపాడటానికి పోరాడిన ఫలితంగా ఎన్నో అక్రమ కేసులకు గురయ్యామని, అప్పటి పోరాటాల ఫలితంగా అక్రమ కేసులు ఇప్పటికి వెంటాడుతున్నాయని ప్రజా సంక్షేమం కోసం మరిన్ని కేసులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# నీటి ఎద్దడి నివారణకు అమృత్ 2.0 కింద 27.66కోట్లు

**- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి**
**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రతంగ్**



**నారాయణపేట మే 5(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరా కోసం నారాయణపేట మున్సిపా లిటీకి 27కోట్ల 66లక్షల రూపాయలు మంజూరు చేసిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి తెలిపారు. మంగళవారం నారా యణపేట మున్సిపాలిటీ 17వ వార్డులో అమృత్ పథకం కింద పైప్ లైన్ పను లను మున్సిప ల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైఎస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ కే.కల్పన రఘు రామయ్య పూజ కార్య క్రమాలు చేసి ప్రారంబించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రతంగ్ పాండురెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా కోట్లాది నిధులు మంజూరు చేసిందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణం గా మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు కొత్త వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీకి ఇంత పెద్దయెత్తున నిధులు మంజూరు చేసినందుకు ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీకి పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలి పారు. నరేంద్రమోదీ సుపరిపాలనల వల్ల దేశంలో అభివృద్ధి పరుగులు పెడు తోందన్నారు. తాజాగా వచ్చిన 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నరేంద్రమోదీ సబకా సాత్, సబకా వికాస్, సబకా విస్వాస్, అనే నినాదాన్ని నిజం చేశాయని అన్నారు. దేశంలో కుటుంబపాలనకు కాలం చెల్లిందనీ అన్నారు. కేంద్ర నాయ కత్వం తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చెర్మెన్ నందు నామాజి,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,జి.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్, మే5(జనంసాక్షి) :** రాజాపూర్ మండలం కుత్నేపల్లి గ్రామ పంచాయతీలోని బోడగుట్ట తండాకు చెందిన నేనవత్ శంకర్ నాయక్ అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, కిష్ట్య నాయక్, మతుర్యా నాయక్, సంతోష్, బాలు, ప్రవీణ్, రమేష్, రాంసింగ్, శ్రీను, బాల్య నాయక్, మల్లేష్, బాలకోటి, గోవింద్, దూల్య, రమేష్, గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీదొడ్డిలో రేషన్ షాపుల తూకపు యంత్రాల స్టాంపింగ్



**కేటీదొడ్డి మే 05 (జనంసాక్షి):** కేటీదొడ్డి మండల కేంద్రంలో ఈరోజు 19 చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) తూకపు యంత్రాలకు స్టాంపింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ కె. అశోక్ కుమార్ గారి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. విజన్ టెక్ ప్రతినిధులు రాజశేఖర్, ప్రవీణ్ ల ఆధ్వర్యంలో మొత్తం 19 వేయింగ్ మిషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్టాంపింగ్ వేశారు. వినియోగదారులకు తూకంలో ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకే ఈ వార్షిక స్టాంపింగ్ ప్రక్రియను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రతి డీలర్ తప్పనిసరిగా స్టాంపింగ్ చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రేషన్ డీలర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కాళ్ల పారాణి ఆరకముందే నవ వధువు మృతి..?

**- మైనర్ బాలిక అంటూ అనుమానాలు?**
**- పోలీసులకు ఫిర్యాదు**

**పెబ్బేరు మే 5 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బూడిదిపాడు గ్రామానికి చెందిన గోవిందమ్మ కూతురు మమత ను ఇదే మండలం జనుంపల్లి గ్రామానికి చెందిన పరశురాం సరోజ కుమారుడితో ఆదివారం వివాహం జరిపించారు. మం గళవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండెనొప్పి, రావడం తో బంధువులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాళ్ల పారాణి అరకముందే మృతి చెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇది ఇలా ఉండగా మృతురాలి తల్లికి 20 సంవత్సరాల కిందట కర్నూలు జిల్లా గార్గేయపురం గ్రామానికి చెందిన మద్దిలేటితో వివాహమైంది గత రెండు సంవత్సరాల నుండి కుటుంబ కలహాలతో గోవిందమ్మ సొంత గ్రామం అయినా బూడిదపాడిలో తన అన్న కుటుంబంతో ఉంటుంది. మృతురాలి దాయాదులు గొడవకు దిగారు. పెళ్లి వయసు కూడా లేని మమతకు పెళ్లి జరిపించారని బంధువులు ఘర్షణకు దిగారు. కొందరు గుండెనొప్పి అంటుండగా ఫిట్స్, ఇతర కారణాలు చూపిస్తున్నారని ఘర్షణకు దిగినట్లు తెలిసింది. ఈ విషయం బయటికి పోకుండా పంచాయతీ పెట్టినప్పటికీ కర్నూలు చెందిన తండ్రి బంధువులు రాత్రి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## గణప సముద్రం రిజర్వాయర్లో భూమిని కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తాం

**- ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జిల్లెల డాక్టర్ చిన్నారెడ్డి**



**ఖిల్లా ఘనపురం,5, మే, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన రైతులు మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ని కలిసి గణప సముద్రంలో భూమిని కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని నష్టపరిహారం ఇవ్వాలని వినతి పత్రం ద్వారా తెలిపారు సానుకూలంగా స్పందించిన జిల్లాల చిన్నారెడ్డి త్వరలోనే భూ బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భూమిని కోల్పోయిన రైతులు ఎవరు కూడా అధర్య పడద్దని ఆయన తెలపడం జరిగింది అనంతరం ముంపు రైతుల అధ్యక్షులు నల్లమద్ది రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గణప సముద్రంలో రిజర్వాయర్లో మునిగిన భూములకు నష్టపరిహారం డబ్బులు వారం రోజుల్లో చెల్లిస్తామని ఇప్పటి ప్రజా ప్రతినిధులు మోసపూరిత వాగ్దానాలు చేశారు, రాతపూర్వక హామీలతో గత ఏడాది జూలై 2025 న అవార్డు కాఫీల పై సంబంధిత అధికారులు రైతులతో సంతకం చేయించుకోవడం జరిగింది. వారంలో రావాల్సిన మా డబ్బులు మా రైతుల ఖాతాలలో పడనందున రైతులం అందరం సంతకాల సేకరణ చేసుకొని 100 రోజుల తర్వాత వనపర్తి జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది. వనపర్తి జిల్లా కలెక్టర్ మేము చేయాల్సిన ప్రక్రియ పూర్తి చేసి టోకెన్ నంబర్ వేసి ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు పంపడం జరిగిందని తెలిపారు. మేము చేయాల్సిన పని పూర్తి చేయటం జరిగింది. మా చేతుల్లో ఏమీ లేదని తెలియజేశారు. కలెక్టరేట్లో ఇచ్చిన టోకెన్ నెంబర్ తీసుకుని వెళ్లి గత ఏడాది నవంబర్ ఐదు 2025 న ప్రజావాణిలో కలిసి ఫైనాన్స్ డిపార్ట్మెంట్కు వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది అయినా ప్రభుత్వం నుంచి కానీ ప్రజా ప్రతినిధుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల రైతులు ఆగ్రహంతో గణపురం లో బందులు ధర్నాలు నిర్వహించడం నిర్వహించడం జరిగింది. రైతులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రైతుల భూ నష్టపరిహారం రావడం లేదు మంగళవారం మళ్ళీ ప్రజా భవన్ కు వెళ్లి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నీ కలిసి ప్రజావాణి ద్వారా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు లెటర్ పంపించడం జరిగింది. చిన్నా రెడ్డి నేను మరోసారి డబ్బులు పడే విధంగా రైతులకు మేలు జరిగే విధంగా గట్టిగా ప్రయత్నం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు . ఈ కార్యక్రమంలో ముంపు రైతుల అధ్యక్షులు నల్లమద్ది రవీందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, కటికే శ్రీనివాసులు, గగ్గలపల్లి శ్రీనివాస్ రెడ్డి,గగలపల్లి శేఖర్ రెడ్డి, సవడం రాములు, నల్ల మద్ది సురేందర్ రెడ్డి, గంగారపురాజురెడ్డి, దేవరశెట్టి సురేందర్ తదితర రైతులు పాల్గొన్నారు.

## పార్వతి తనయుడి దర్శనం కోసం పాదయాత్రగా భక్తజనం

**- భక్తజనంతో శోభిల్లిన రేజింతల్ స్వయంభూ క్షేత్రం**
**- దర్శించుకున్న అదనపు ఎస్పి, హుమ్నాబాద్ ఎమ్మెల్యే, వేలాది భక్తజనం**



**న్యాల్ కల్, మే 05, (జనంసాక్షి) :** పార్వతీదేవి తనయుడు, చందన వధనుడు స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకునేందుకు పాదయాత్రగా వేలాది తరలివచ్చి భక్తులు దర్శించుకున్నారు. జిల్లా అదనపు ఎస్పి చైతన్య రెడ్డి, జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్, కర్ణాటకలోని హుమ్నాబాద్ ఎమ్మెల్యే, తదితర ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం అంగారక చతుర్థి (ప్రత్యేకంగా మంగళవారం వచ్చే చతుర్థి) పర్వదినం కావడంతో.. మండలంలోని రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం భక్తజనంతో శోభిల్లింది. ప్రతి నెల పౌరుని తర్వాత వచ్చే నాలుగవ రోజున సంకట చతుర్థిగా, మంగళవారం మాత్రం వచ్చే ప్రత్యేక పర్వదినాన్ని అంగారక చతుర్థిగా సిద్ధి వినాయకున్ని భక్తులు దర్శించుకుంటారు.



**చందన వదనుడికి నయనానందకరంగా అలంకరణ :**
ఆలయ ట్రస్టు భక్తమండలి, వేద పండితులు, అర్చకుల బృందం అర్ధరాత్రి అనంతరం చందన వధనుడిని నైనానందకరంగా ముస్తాబు చేశారు. చందనం, పచ్చని గరక, మామిడి, తమలపాకులు, వివిధ రకాల పుష్పాలు, ఫలాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయ వేద పండితులు, ప్రధాన అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

**వేలాదిగా పాదయాత్రగా భక్తులు :**
జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్, కర్ణాటకలోని బీదర్, హుమ్నాబాద్, తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో సిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు పాదయాత్రగా తరలివచ్చారు. పాదయాత్రగా వచ్చిన భక్తజనంతో జహీరాబాద్ - బీదర్, అల్లాదుర్గం - మెటల్ కుంట, నారాయణఖేడ్ - న్యాల్ కల్ రోడ్లు సందడిగా మారింది. పాదయాత్రగా వచ్చిన భక్తుల కోసం.. పలు సేవా సంస్థలు.. పాదయాత్ర భక్తులకు అల్పాహారాన్ని, ఫలాలు, త్రాగునీరు, మజ్జిగ, తదితరలను అందజేశారు. దర్శనం కోసం ట్రస్టు నిర్వాహకులు ఉచిత, ప్రత్యేక, శీఘ్ర, దర్శనాలను ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ఆవరణలో టెంట్లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు సిద్ధి వినాయకుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ సీఐ, జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్ లు భద్రతను ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**వడ్డేపల్లి మే 05 (జనంసాక్షి) :** వడ్డేపల్లి మండలం కోయిల్ దిన్నె గ్రామానికి చెందిన వి.తిక్కా రెడ్డి, వి.కృష్ణారెడ్డి, వి.చంద్రమోహన్ రెడ్డిలు గత వారంలో ఎర్రవల్లి జాతీయ రహదారి 44 పై వరిగడ్డి లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను డీసీఎం డీ కొనటంతో ,మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు చనిపోవడంతో ఆ గ్రామంలో పెను విషాదం నెలకొంది. నరసింహ గౌడ్, హెచ్ కృష్ణకు గాయాలయ్యాయి. మంగళ వారం ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి, ఏమ్మెల్యే విజేయుడు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నాగరాల గ్రామం ప్రజల దాహం తీర్చిన ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి



**శ్రీరంగాపూర్ మే 5 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగరాల 2వ సెంటర్ నీటి బాధ ఉండడంతో సర్పంచ్ మహదేవ్ ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి గారి దృష్టికి తీసుకుపోవడంతో తక్షణమే బోరు వేయడం జరిగింది. మరియు బోరు నుంచి 2వ సెంటర్‌కు పెప్‌లైన్ తీయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ మహదేవ్ మరియు మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రెడ్డిచర్ల శ్రీహరి రాజు, నరేందర్ రెడ్డి,మరియు గ్రామ ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.

## 6 నుండి ప్రత్యేక తరగతులు

**పాపన్నపేట, మే 5 (జనంసాక్షి) :** ఇటీవల జరిగిన టెన్త్ వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈనెల 6 నుండి పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల 30 నిమిషాల వరకు ప్రత్యేక తరగతులు జరుగుతాయన్నారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటు రవాణా ఖర్చులు కూడా చెల్లిస్తారని తెలిపారు. విద్యార్థులు అందరూ హాజరయ్యేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు చూడాలని ఎంఈఓ సూచించారు.

## మాసాయిపేట్ పేరుకే మండలం అరకొర ప్రభుత్వ సేవలు

**- ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**- ఎస్సీ మోర్చా నాయకుడు తుడుం సాయికుమార్**
**- మాసాయిపేట్‌లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులు ఏర్పాటు చేయాలి**
**- పోలీస్ స్టేషన్ లేక తీవ్ర ఇబ్బందులు**



**మాసాయిపేట మే 5 (జనంసాక్షి) :** మాసాయిపేట్ పేరుకే మండలం ప్రజలకు అరకొర పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు అందకపోవడం వల్ల తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు అని ఎస్సీ మోర్చా నాయకుడు సాయికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు మాసాయిపేట మండల కేంద్రంలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులో ఏర్పాటు చేయాలని మండల పరిధిలో ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయకపోవడం గమనహర్హం మాసాయిపేట మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేవిధంగా బ్యాంకులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# నర్సింగ్ విద్యార్థులు సేవాభావంతో ముందుకు సాగాలి

**- జిల్లా ప్రతిష్టను నిలబెట్టేలా విద్యార్థులు పనిచేయాలి**
**- ఘనంగా నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం**
**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే**




**గద్వాల నడిగడ్డ,మే 5 (జనంసాక్షి):** నాలుగేళ్ల పాటు చదివి బీఎస్సీ నర్సింగ్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలు సాధించాక సేవాభావం, సహానుభూతి, మానవత్వంతో కూడిన సేవలను రోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని అనంత ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ నెల 12న ప్రపంచంలో మొదటి నర్స్ ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పరిష్కరించుకొని నిర్వహించే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి బ్యాచ్‌గా నర్సింగ్ విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని వెళ్లడం సంతోషంగా ఉందని, వారందరూ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాలలో మొత్తం 87 మంది విద్యార్థులు నర్సులుగా కోర్సు పూర్తి చేస్తున్నందున ఈ సందర్భంగా కలెక్టర్ సహకరించిన వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను అభినందిస్తూ వారి కృషిని ప్రశంసించారు. ఆసుపత్రుల్లోనే కాక దీర్ఘకాలికంగా వివిధ వ్యాధులతో బాధపడే వారికి, వయోవృద్ధులకు, చిన్నారులకు వారి ఇండ్ల వద్ద కూడా సేవలందించేందుకు నర్సులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుని రోగుల మానసిక పరిస్థితులకు అనుగుణంగా సేవలు అందిస్తే మంచి పేరు తెచ్చుకోవచ్చన్నారు. ప్రస్తుతం
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఆరోగ్య సేవల్లో నర్సింగ్ పాత్రకు ఎలాంటి లోటు ఉండదని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ వృత్తికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన సముదాయాన్ని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. కేరళ రాష్ట్ర నర్సులను మరిపించేలా జోగులాంబ గద్వాల జిల్లాలో నర్సింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ సేవలందించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నర్సింగ్ కోర్స్ ను పూర్తిచేసిన విద్యార్థులకు ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు ఇవ్వాలని సంబంధిత యాజమాన్యాలను తాను కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాక ఎక్కడ ఉద్యోగాలు వచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా పేరు నిలబెట్టేలా ఇక్కడ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు తమ సేవలందించాలన్నారు. చదువు నేర్పిన గురువులకు,తమ తల్లిదండ్రులకు,జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాలుగేళ్ల పాటు విజయవంతంగా నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, వారు ఎక్కడ ఉద్యోగాలు చేసిన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఏవో శ్రీధర్ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ ఎలక్ట్రికల్ విభాగంలో గ్యాదరి బలరాంకు డాక్టరేట్



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి, సిద్దిపేటకు చెందిన గ్యాదరి బలరాంకు డాక్టరేట్ (పీహెచ్‌డీ) వరించింది. యూనివర్సిటీ అధికారులు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు ఓయూ ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో బలరాం తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన "హార్మోనిక్స్ రిడక్షన్ అండ్ బ్యాలెన్స్ ఫేజ్ ట్రాన్సిషన్ ఇన్ హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ ఇన్ ఏ మైక్రో గ్రిడ్ పవర్ సిస్టమ్స్" అనే అంశంపై సమర్పించిన ప్రతిభావంతమైన పరిశోధనా గ్రంథానికి గాను ఓయూ డాక్టరేట్ ప్రదానం చేసింది.సందర్భంగా పీహెచ్‌డీ సాధించిన గ్యాదరి బలరాంను పలువురు అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు. ఎలక్ట్రికల్ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ సుశీల, బీఓఎస్ చైర్మన్ ప్రొఫెసర్ మంగు, ఇతర ప్రొఫెసర్లు ఏసురత్నం, మల్లేశం, విద్యాసాగర్, శిరీష, రమణ తదితరులు బలరాంకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన ఇలాంటి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా కార్మిక దినోత్సవం




**అమరచింత (జనంసాక్షి) :** పట్టణంలోని కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల జెండా కట్ట దగ్గర మండల అధ్యక్షులు సంగెపాగు దాసు జెండా ఆవిష్కరణ చేసి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పురపాలక చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్, ఐ.ఎన్.టి.యు. సి. రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటేరి బోరింగ్ శ్రీనివాసులు ,కౌన్సిలర్ జే.ప్రకాశం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పనిదినాల గురించి పోరాడి విజయం సాధించిన కార్మికులకు ఇది పండుగ రోజు అని అన్నారు. కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు తౌఫిక్,డేవిడ్ ,మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు శ్యాం కుమార్ నాయకులు బుచ్చిరెడ్డి, ,సవరన్న,బాలరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కౌరంపల్లి మైసమ్మ జాతర

**- భారీగా తరలివచ్చిన భక్తులు**



**నారాయణపేట మే5 (జనంసాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతు మహిమగల దేవతగా పేరొందిన కౌరంపల్లి మైసమ్మ అమ్మవారికి ఉదయం జల్దిబిందే ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి అభిషేకం, పుష్పాలంకరణ, మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరి ఆలయం నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు, ఆలయ పునర్నిర్మాణం తరువాత ప్రతి ఏటా మే నెలలో జాతర ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అంతేకాకుండా రైతులు పండించిన పంట ఇంటికి రావడంతో జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఒక రోజు పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా భక్తులు ఎండను సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 5(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంకను మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై కలెక్టర్‌తో ఎస్పీ చర్చించారు. జిల్లా అభివృద్ధికి పరస్పర సహకారంతో పనిచేయాలని,ప్రజల సంక్షేమం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇద్దరు అధికారులు అభిప్రాయపడ్డారు.

## ఉప్పల శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి

**- వందేళ్లు చల్లగా ఉండాలి**



**తూప్రాన్ మే 5 (జనంసాక్షి) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షులు ఉప్పల నరసింహులు ఉపాధ్యక్షులు కంటాల రాజు, పడకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తూప్రాన్ లోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్య పట్టణాలలో అమావాస్య అన్నదానం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, కార్యదర్శిగా సత్తయ్య, సుధాకర్ నియామకం



**చిన్నశంకరంపేట మే 5 (జనంసాక్షి):** తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కర్రె సత్తయ్య, జిల్లా కార్యదర్శిగా బందెల సుధాకర్ మంగళవారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తమ సేవలను గుర్తించి అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బందెల సాయిలు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రం నియామక పత్రాలను అందజేశారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామన్నారు. బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో బిజెపి నాయకుల సంబరాలు



**సదాశివపేట మే 5(జనంసాక్షి) :** పాండిచ్చేరి, అస్సాం, పశ్చిమ బెంగాల్లో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించడంతో బీజేపీ నేతలు, కార్యకర్తలు జోరుగా సంబరాలు చేసుకున్నారు. సోమవారం ఐదు రాష్ట్రాల ఫలితాలు వెలవడంతో మూడు రాష్ట్రాల్లో బిజెపి సాధించడంపై సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో మండల పరిధి మద్దికుంట చౌరస్తాలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ, జైశ్రీరామ్ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కర్ణం ఆదిత్య మాట్లాడుతూ అభివృద్ధి, శాంతికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల ఫలితాల ప్రభావం తెలంగాణ రాజకీయాలపై ఉంటుందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సారా కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉక్కీస భరత్,నాయకులు జగన్నాథ్ రెడ్డి, కల్పగురి నాగరాజ్, లక్ష్మణ్, ప్రసాద్, నాగరాజు, ప్రశాంత్, శ్రీకాంత్, దుర్గారాజ్, అనిల్, మల్లేశం, నితీష్, సాకేత్, మల్లేష్, గోపాల్, శివ, అనిల్, సతీష్, గోపాల్ రెడ్డి,విఠల్, విష్ణువర్ధన్ రెడ్డి,నర్సింలు, సుధాకర్, నవీన్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయాల నిర్మాణ పనులను తనఖీ చేసిన కలెక్టర్



**గుండుమాల్ మే 05 (జనంసాక్షి) :** గుండుమాల్ మండల కేంద్రంలో రూ.8.80 లక్షలతో నిర్మిస్తున్న మండల కార్యాలయాల సమీకృత భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక పరిశీలించారు. నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని, గడువులోపు మండల కార్యాలయాల సమీకృత సముదాయాలు పనులు పూర్తిచేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీకృత సముదాయంలో తహసీల్దారు కార్యాలయం, ఎంపీడీవో, ఎంఈవో, వ్యవసాయ శాఖ అధికారుల కార్యాలయాలు నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయని, సముదాయంలో ఏ కార్యాలయం ఎక్కడ ఉంటుంది అని గదులను చూసి అడిగారు. కాడ నిధులతో మండలంలో ఏఏ పనులు జరుగుతున్నాయని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరెడ్‌గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొనాలి

**- బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్**



**కొల్చారం, మే 5,(జనంసాక్షి):** ఈనెల 10వ తేదీన పరెడ్ గ్రౌండ్ లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ గారి భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కొల్చారం మండల కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్ గారు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ దయాకర్ గౌడ్,కిష్టాపూర్ సర్పంచ్ స్వప్న ఉషయ్య,కౌన్సిల్ సభ్యుడు ఎంచెర్ల శేఖర్ యాదవ్,మండల జివస్ నాని,ఓబిసి మండల అధ్యక్షుడు నాయకోటి వేణు కిష్టాపూర్ ఉపసర్పంచ్ శేఖర్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గోదాంలో చోరీ

**- 82 గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లిన దొంగలు**




**కోహిర్, మే 5 (జనంసాక్షి) :** కోహిర్ మండల కేంద్రంలోని మనీషా ఇండియన్ గ్యాస్ గోదాంలో సిలిండర్ల చోరీ జరిగింది. సోమవారం రాత్రి గ్యాస్ గోదాం తాళాలు పగలగొట్టిన దొంగలు 82 గ్యాస్ సిలిండర్లను ఎత్తుకెళ్లినట్లు యజమాని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న పోలీసులు గోదాం వద్దకు చేరుకుని చోరీపై వివరాలను సేకరించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే గ్యాస్ కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు గోదాంలో సిలిండర్ల చోరీపై ఆందోళనకు గురవుతున్నారు.

## ఎల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**పెబ్బేరు మే 5(జనంసాక్షి):** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు టీఎన్ ఎల్లారెడ్డి తల్లి టిఎన్ శరణమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు, తెలంగాణ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కంచిరావుపల్లి గ్రామంలో నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోడుగా వనపర్తి జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, ఎద్దుల సాయినాథ్, రామకృష్ణారెడ్డి, మన్యం, గిరి, రాములు, మహమ్మద్ ఉన్నారు.

## పామాయిల్ చెట్లు దగ్ధం



**కేటిదొడ్డి మే 05 (జనంసాక్షి):** మండల కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ. 8లక్షల విలువైన పంట నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన చిన్న రాముల గౌడ్, యుగంధర్ అనే రైతులు ఎనిమిది ఎకరాలలో పామాయిల్ సాగు చేస్తున్నారు. పంట చేతి కొచ్చే సమయంలో మంగళవారం మద్యాహ్నం పామాయిల్ తోటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని సుమారు 756 పామాయిల్ చెట్లు దగ్ధమయ్యాయి. పామాయిల్ తోట దగ్దం కావడంతో స్థానిక రైతులు లబోదిబోమంటున్నారు. మొక్కలకు నీటి సౌకర్యం కల్పించేందుకు డ్రిప్ ఏర్పాటు చేసుకోవడానికి సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చు అయిందని, డ్రిప్పు పైపులు సైతం కాలిబూడిదయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకవచ్చారు. ప్రమాద స్థలాన్ని కేటిదొడ్డి ఎస్ఐ శ్రీనివాసులు, పామ్ కంపెనీ సిబ్బంది పరిశీలించారు. ఈ సంఘటనలో సూమారు రూ. మూడు లక్షలు విలువ చేసే డ్రిప్పు పైపులు, ఎనిమిది లక్ష పంట నష్టం అయిందని కోరారు.

## ఘనంగా వీరభద్ర స్వామి జాతర బండ్ల ఉరేగింపు

**టేక్మాల్, మే 5 (జనంసాక్షి) :** టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జాతరబండ్లను ఘనంగా ఉరేగించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలతో భక్తులు భక్తితో ఓం నమోశివాయ.. హర హర అంటూ శివనామా స్మరణలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చన, అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో గ్రామస్తులంతా ఐక్యమత్యంతో అందరు కలిసి అందంగా బండ్లను ముస్తాబు చేసి జాతరలో ఆట పాటలతో గుట్ట చుట్టు బండ్లను ఉరేగించారు. జాతరలో ఎలాంటి అసౌకర్యాలు చోటు చేసుకొకుండా ఆలయ కమిటీ చైర్మెన్ బస్వరాజ్, గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్ ఏర్పాటు చేశారు. ఏలాంటి అవంఛనీయ సంఘటన చోటు చేసుకొకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.



# అంగన్వాడి సిబ్బంది పాత్ర వెలకట్టలేనిది

**- స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ**

**- అన్ని వసతులు అందించే ఆశ్రమాలు అంగన్వాడీలు అంటూ ప్రశంస**



**జోగిపేట మే 05, (జనంసాక్షి) :** పిల్లల ఆలనా పాలనా చూస్తూ విద్యా బుద్ధులు నేర్పే అంగన్వాడీ సిబ్బంది పాత్ర సమాజంలో వెలకట్టలేనిదని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసించారు. జిల్లా మహిళా, శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగిపేట శ్రీరామ గార్డెన్స్‌లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, దివ్యాంగులకు స్కూటీలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో పట్టణాల్లో అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఆశా వర్కర్లు ఏఎన్ఎమ్‌లు ఈ నలుగురు కలిసి గ్రామంలో ఓ వ్యవస్థని నడిపిస్తున్నారని అన్నారు. ప్రీస్కూలు నిర్వహణ, పోషక ఆహారం అందజేయడం అంగన్వాడీలో జరిగితే.. గర్భిణీలు, బాలింతల బాగోగులు, మందుల పంపిణీ ఆరోగ్య కేంద్రాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. వీరి సేవలు సమాజంలో వెలకట్ట లేనివని అన్నారు ఈ సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా అందోలు ప్రాంతంలో 286 మంది అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా 10 మంది దివ్యాంగులకు స్కూటీలను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేశారు.

## ఎన్నికల విజయోత్సాహ సంబరాలు

**- మనోహరాబాద్ మండల బీజేపీ శ్రేణుల సంబరాలు**



**తూప్రాన్ మే 5 (జనంసాక్షి):** పశ్చిమ బెంగాల్, అస్సాం,పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ, టపాసులు పేల్చి భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకానికి ఈ విజయమే నిదర్శనమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ చారి,మండల ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్ కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్,మండల నాయకులు బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు,ఎర్ర కృష్ణ,నర్సుగారి స్వామి, పరుమ్ నరేష్,చెట్టి శ్రీకాంత్,ఊట్ల నాగరాజు,నారం రాజు, రమేష్, కిరణ్ నత్తి బాలరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల వేగవంతంపై సమీక్ష

**న్యాల్ కల్, మే 05, (జనంసాక్షి) :** 2026 – 27 ఆర్థిక సంవత్సరాని గాను చేపట్టనున్న జాతీయ ఉపాధి హామీ పనుల వేగవంతంపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు మంగళవారం మధ్యాహ్నం మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై సమీక్ష చేపట్టారు. మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్చార్జి ఎంపీడీఓ, పర్యవేక్షకులు నరేష్, ఎంపీఓ సౌజన్య, ఏపీఓ రంగారావు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఉపాధి హామీ అనుసంధాన పథకాల అమలుపై గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం గ్రామాల వారిగా నర్సరీల ఏర్పాట్లు, నిర్వహణ, కూలీల సంఖ్యలను పెంచడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు గ్రామాల్లో గ్రామ పంచాయతీ, ఉపాధి హామీ అధికారులు, గ్రామ సర్పంచుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని కార్యక్రమంలో వయా గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్**



**జహీరాబాద్, మే 5 (జనంసాక్షి):** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, సి డి సి చైర్మన్ మోబిన్, ఏడిఏ బిక్షపతి, కెవికె శాస్త్రవేత్త స్నేహలత, ఏవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు రైతులకు అనేక రకాల సబ్సిడీలను ఇవ్వటంతో పాటు పంటను కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి విట్టల్, డ్రిప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మద్దూరు సీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మద్దూరు మే 5 (జనంసాక్షి) :** మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్. ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రిసెప్షన్, గైనిక్, పీడియాట్రిక్, ల్యాబ్, మేల్ వార్డ్, ఫార్మాసిస్ట్, ఆపరేషన్ థియేటర్, ఇంజెక్షన్ గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగుల బంధువులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. చిన్నారుల వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఒక మోడల్ కేంద్రంగా ఉండాలని, అందుకు అవసరమైన వసతి, సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఆస్పత్రిలో ఆర్థోపెడిక్, ఈఎన్ టీ వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడి విభాగాల వారీగా రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారని వాకబు చేశారు.

ఆస్పత్రి ప్రహరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వకర్త డాక్టర్ మల్లికార్జున్, ఆర్.ఎంవో పావని, పీఆర్ ఏ ఈ పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణ బాధ్యతగా నిర్వహిద్దాం

**- సర్పంచ్ కోడావత్ మంగమ్మ,డిసిపియు లలిత**



**మే 5 (జనంసాక్షి) :** లింగాల బాలికల సంరక్షణ అందరం బాధ్యతగా తీసుకొని నిర్వహిద్దామని గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ, నాగర్ కర్నూల్ జిల్లా బాలల సంరక్షణ విభాగం సభ్యురాలు (డిసిపియు) లలితలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో స్నేహ సమ్మర్ క్యాలండర్ 2026 ఆధ్వర్యంలో "బాల్య వివాహాల నిర్మూలన, వాళ్లే వివాహాల వల్ల కలిగే ఆరోగ్య ప్రభావం" అనే అంశంపై కిశోర బాలికలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు కిశోర బాలికలు ఆరోగ్యవంతంగా ధైర్యంగా ఉండాలని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా బాగా చదువుకుని ఎదగాలని సూచించారు. బాలికలు ఎటువంటి సెల్ఫోన్, ప్రసార మాధ్యమాలకు లోనుకాకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి ఎటువంటి ఇబ్బందులు వచ్చిన సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చాపల మధు, పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, డిసిపియు లలిత, 1098 నిర్వాహకురాలు ప్రమీల, విద్యా కమిటీ చైర్మన్ నాగమణి, వివో ఏ శారద, పార్వతమ్మ, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమ, చెన్నమ్మ, గ్రామ యువకులు స్వామి, రమేష్, రాము కిషోరబాలికలు పాల్గొన్నారు.

# ధాన్యం కొలువులలో తీవ్ర జాప్యం



**వెల్దుర్తి మే 5 (జనంసాక్షి):** వెల్దుర్తి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సుమారు 20 రోజులు గడుస్తున్న కొనుగోలు మాత్రం తీవ్ర జాప్యం జరుగుతుంది రైతులు గత 20 రోజుల నుండి ఎండనక వాననక కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపలు కాస్తున్నారు ప్రభుత్వం మాత్రం ధాన్యం కొనుగోలును పట్టించుకోవడం లేనట్టుగా కొడుతుంది మండలంలో పిఏసిఎస్ ద్వారా 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటివరకు కేవలం 14 కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం కొంటున్నట్టు అలాగే ఐకెపి ద్వారా మండలంలో ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో నాలుగు కొనుగోలు కేంద్రాల నుండి మాత్రమే ధాన్యం కొంటున్నట్టు రైతులు చెప్పారు ఇంకా ఎఫ్ ఈ ఓల ద్వారా మూడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు నడిపిస్తున్నారు మండల వ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 18 వేల బస్తాల ధాన్యాన్ని మాత్రమే కొన్నట్టు అధికారులు తెలుపుతున్నారు. ఇలాగైతే సుమారు రెండు నెలలు గడిచిన కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రైస్ మిల్లల్లోకి పోదని రైతులు లబోదిబోమంటున్నారు వెంటనే అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని రైతులు అంటున్నారు.


# అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు



**గట్టు, మే 5 (జనంసాక్షి);** గట్టు మండల పరిధిలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్థానిక పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. గట్టు ప్రాంతానికి ఇసుకను తరలిస్తుండగా,పక్కా సమాచారంతో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ డ్రైవర్లు బోయ చిన్న, తిరుమలేష్‌లను పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ గౌడ్ వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# సింగిల్ విండో చైర్మన్ గా తిమ్మారెడ్డి బాధ్యతల స్వీకరణ

**మల్దకల్ మే 5(జనంసాక్షి) :** తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో చైర్మన్ లను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.ఈ మేరకు మల్దకల్ మండల సింగిల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి మంగళవారం సింగిల్ విండో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.ఈ మేరకు పిఏసిఎస్ కార్యాలయంలో కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డిచేతుల మీదుగా సింగిల్ విండో చైర్మన్ గా ధ్రువపత్రం అందుకున్నారు.



# రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం

**- రైతు సంక్షేమమే ధ్యేయంగా పటిష్ట చర్యలు**



**మెదక్ మున్సిపాలిటీ మే 05, (జనంసాక్షి) :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్ లో ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, అధ్యక్షతన నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , వివిధ ప్రజాప్రతినిధులు అధికారులు రైతులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని అన్ని రకాల సబ్సిడీలు ఆర్థిక, ఆధునిక సాంకేతిక రంగంలో నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచే దిశగా రైతులకు మేలు చేసే విధంగాఅన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు. రైతులు ప్రయత్నం చేయక పోతే భవిష్యత్తు లో భూమి మొత్తం నిస్థార మవుతుందని,తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంటలు పండించేలా రైతులు ముందుకెళ్లాలని, ఆర్గానిక్ పంటల సాగుపై రైతులు ద్రుష్టి పెట్టాలన్నారు. భూములను రక్షించి ప్రకృతి వ్యవసాయం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కలిపించు కోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని, ఒకే పంట కాకుండా పంటల మార్పిడి చేయాలన్నారు. ఒకే పంటతో జరిగిన నష్టాన్ని అధికారులు రైతులకు వివరించాలన్నారు.పండ్లు కూరగాయలు పూలు లతో ఆయిల్ పామ్ పంటలను కూడా పండించడం ద్వారా అధిక లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటలో ఇతర పంటలను కూడా పండించవచ్చని, కోతుల బెడద నుండి పంటలను కాపాడడానికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ రైతుల బాగు కోరి ఆయిల్ ఫామ్ పంటను రాష్ట్ర ప్రభుత్వం పరిచయం చేసిందన్నారు ఈ పరిచయం దినదినాభివృద్ధి చెందుతూ. మన జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు అన్నారు.రైతులు ప్రస్తుతం ఉన్న పంటలే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపుతూ అభివృద్ధి దిశగా ముందుకు పోవాలన్నారు అంతర్ పంటలు వేస్తూ ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభాలు బేశరతుగా ఉంటాయని ఈ సందర్భంగా వెల్లడించారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ప్రత్యామ్నాయ ఇతర పంటలపై రైతులు మొగ్గు చూపుతూ సాగుచేస్తూ అధిక లాభాలు ఆర్జించాలని తెలిపారు. అంతకుముందు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలి : సర్పంచ్ దొడ్ల కవిత



**వీపనగండ్ల, మే 6 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో ఐకెపి మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి దొడ్ల కవిత మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారంగా ఉన్న వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని,గన్ని బ్యాగులు,లారీలు కొరత లేకుండా చూడాలని అన్నారు.డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, పొరపాటులు జరగకుండా సరైన పద్ధతిలో వరి కొనుగోలు కేంద్రం నిర్వహించాలని చెప్పారు.ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాలు 2387/- రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2369/- రూపాయలు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం అమ్ముకోవాలని సర్పంచ్ దొడ్ల కవిత అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సర్పంచ్ దొడ్ల కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి బాల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ వెంకటయ్య,మాజీ సర్పంచ్ కురుమయ్య, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య,ఐకెపి సీసీ లు కాశీనాథం, నాగరాజు, మహిళా సమైక్య అధ్యక్షురాలు శివ లీల, సమైక్య గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలపై అదనపు కలెక్టర్‌కు నివేదిక సమర్పించిన బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధులు

**- బిసిసంక్షేమ ప్రతినిధులు కె.శివగౌడ్ ఇ.వెంకటేష్ గౌడ్**
**- బీసీలపై ప్రభుత్వాలది చిన్నచూపు**
**- బీసీలకు జరుగుతున్న అక్రమాలపై అన్యాయాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలి**
**- స్థానిక ఎన్నికల్లో 42 శాతం లో బీసీలకు అన్యాయం**
**- వెనుకబడిన వర్గాలపై స్పష్టమైన గణాంకాలు లేకపోవడం**



**మనోహరాబాద్ మే5 (జనంసాక్షి)** : బీసీ సమస్యలపై మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్‌కు నివేదిక సమర్పించిన బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధులు సమాజంలో బీసీలకు జరుగుతున్న అక్రమాలపై దుర్ఘటనలపై అన్యాయాలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి చిన్నచూపు వెనుకబడిన వర్గాలపై స్పష్టమైన గణాంకాలు లేకపోవడమే ప్రధానమైన కారణం రాష్ట్ర బీసీ కమిషన్ ప్రభుత్వాన్నికి నిబంధనలకు జన గణనల పారదర్శకంగా జరగాలని బీసీ వర్గాలపై జరుగుతున్న అన్యాలను అరికట్టాలని సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు అధికార సమస్యలను పరిశీలించిన సత్వరమే తగిన చర్యలు తీసుకుంటామని. హామీ ఇచ్చినట్లు తెలిపారు

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన శిశువిహార్ ఉన్నత పాఠశాల

**- 500కి పైన మార్కులు 53 మంది విద్యార్థులు**



విద్యార్థులను అభినందించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.. పటాన్చెరు మే 5 (జనం సాక్షి) పటాన్చెరు పట్టణ పరిధిలోని శిశు విహార్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2026లో ఉత్తమ ఫలితాలు సాధించింది.

పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బినా పిళ్ళై కరస్పాండెంట్ అనిల్ కృష్ణ పిళ్ళై ఆధ్వర్యం లో విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ చదువుపై ఏకాగ్రత, శారీరక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు సామాజిక అంశా లపై అవగాహన కల్పిస్తున్నారు. శిశు విహార్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు వందకు వందశాతం అద్భుత ఫలితాలు సాధించారు. ఆర్. మణిదీప విద్యార్థిని 579 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచింది. సుమతి 569 మార్కుల తో రెండో స్థానంలో అస్మిత 567 మార్కులతో మూడో స్థానం, చందన 545 మార్కులతో నాలుగవ స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. విద్యతోపాటు క్రీడా రంగాల్లో కూడా విద్యార్థులు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్ మైనార్టీ నాయకులు షకీల్(లడ్డు) పాల్గొన్నారు.

# మెదక్‌లో జూదంపై పోలీసుల ఉక్కుపాదం



**మెదక్ మున్సిపాలిటీ మే 05, (జనంసాక్షి) :** మెదక్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బొమ్మా బొరుసు జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.37,335 నగదు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారు ధర్మకర్ వెంకట్, హుస్సేన్, శేఖర్, రంగారాం, రాజు అని చెప్పారు. ఈ ఘటనపై మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూద కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# ఫిషర్ మెన్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా సత్యం ముదిరాజ్



**జహీరాబాద్, మే 5 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ జహీరాబాద్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా రంజోల్ గ్రామానికి చెందిన సత్యం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం రంజోల్ గ్రామంలో జిల్లా మత్సశాఖ అధికారి శివలింగ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షులుగా సత్యం ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా అంజయ్య, సెక్రటరీగా పరమేశ్వర్, డైరెక్టర్లుగా జగన్ ప్రశాంత్ రాజు వెంకటేశం టి రాజు చంద్రశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ ద్వారా అందే ప్రయోజనాలను వివరించారు.

# మోడీ సభ విజయవంతం చేయండి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ ఎడ్ల రమేష్**

**సంగారెడ్డి, మే 5 (జనంసాక్షి):** మే 10న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ , ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ డివిజన్ కన్వీనర్ ఆగరెడ్డి ఆధ్వర్యంలో బీరంగూడలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పశ్చిమ బెంగాల్ , అస్సాం, పూడూచ్చేరి భారీ విజయం అందించిన ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. ఆయా రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీ డీఎంకే తదితర పార్టీలకు ప్రజలు బుద్ధిచెప్పారని అన్నారు. తెలంగాణలో మోడీ దిశా నిర్దేశం చేస్తారని తెలంగాణ లో వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు తత్యం అని తెలిపారు. మోడీ సభను భారీగా హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ బీరంగూడ డివిజన్ కన్వినర్ ఆగరెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.



# ఉర్స్ ఉత్సవాల్లో టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట మే 5 (జనంసాక్షి) :** మండలంలోని సూరారం గ్రామంలో సోమవారం సాయంత్రం బందే నవాజ్ 36వ ఉర్స్ ఉత్సవాల్లో రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా నిర్వాహకులు టీజీ ఐఐసీ చైర్మన్ ను, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్,నాయకులను శాలువలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉర్స్ ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా అన్ని మతాలకు సంబంధించిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తి భావాన్ని చాటడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ సర్పంచ్ మగ్దూం పటేల్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కరణం సందీప్, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 3 కోట్లతో డ్రైనేజీ పైప్‌లైన్ పనుల ప్రారంభం

**- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సదాశివపేట మే 5(జనంసాక్షి) :** అమృత్ 2.0 పథకం కింద రూ.3 కోట్లతో పట్టణంలోని ఉభ చెరువు వద్ద చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి తదితరులతో కలిసి ఉబ చెరువు సమీపంలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వ్యర్థ జలాలు చెరువులో కలవకుండా ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ, ఇంజనీర్ రాజేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న,మున్సిపల్ కౌన్సిలర్ లు షాజీ,నర్సింలు, వాజీద్, గౌరీదేవి తుల్జారం ,దుబాయ్ వాజిద్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గుండు రవి, కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు

**చిన్నశంకరంపేట మే 5(జనంసాక్షి):** చిన్న శంకరంపేట ఎస్సైగా నూతన బాధ్యతలు స్వీకరించిన శివానందంను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బందెల సాయిలు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గపతి, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సత్తయ్య, మెదక్ కాన్సెన్సీ ఇంచార్జి కర్ణ సాయిలు, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి బందెల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# జువెలరీ షాప్, పాన్ బ్రోకర్లు ఆధునిక భద్రతా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు ఎస్పి విక్రాంత సింగ్**

**తూప్రాన్ మే 5 (జనంాక్షి):** జువెలరీ షాప్ గోల్డ్ పాన్ బ్రోకర్స్ తప్పనిసరిగా ఆధునిక భద్రతా చర్యలు అమలు చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత సింగ్ తెలిపారు తూప్రాన్ లోని మమతా ఫంక్షన్ హాల్లో డివిజన్ స్థాయి జ్యువెలరీ షాపుల యజమానులు, పాన్ బ్రోకర్లు, గోల్డ్ బ్యాంకు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కరీంనగర్ లో పట్టపగలే దొంగలు దుకాణం పై దాడి చేసి బంగారం దూసుకెళ్లారని అలాంటి నేరాల పట్ల వ్యాపారం జాగ్రత్తగా ఉండాలని సూచించారు ప్రతి రెండు మూడు దుకాణ యజమానులు కలిపి సెక్యూరిటీగా ఒకరిని నియమించుకోవాలని సూచించారు. ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాలు, దోపిడీలు మరియు మోసాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి జ్యువెలరీ షాప్, గోల్డ్ వ్యాపారి పాన్ బ్రోకర్ తప్పనిసరిగా ఆధునిక భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాలు హై క్వాలిటీతో నెలరోజులు స్టోరేజీ ఉండేటట్లు ఏర్పాటు చేసి, నిరంతర రికార్డింగ్ బ్యాకప్ ఉండేలా చూడాలని, అలారం సిస్టమ్స్, సేఫ్టీ లాకర్స్ వినియోగం పెంచాలని తెలిపారు. అలాగే దుకాణాల్లోకి వచ్చే కస్టమర్ల ఆధార్ కార్డు ఫోన్ నెంబరు వారికి పరిచయం ఉన్న వ్యక్తుల నంబరు తీసుకోవాలని వివరాలను సరిగా నమోదు చేయడం, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచడం, విలువైన బంగారం మరియు నగలను సురక్షితంగా నిల్వ చేయడం, బ్యాంకు లావాదేవీలలో జాగ్రత్తలు పాటించడం, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖతో సమన్వయం పెంచుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు వాహనాల నెంబర్లను నమోదు చేసేటట్లు ఉండాలని అత్యవసర అలారం పెట్టుకోవాలని సూచించారు. తూప్రాన్ సీఐ రంగా కృష్ణ నర్సాపూర్, సీఐ జాన్ రెడ్డి రామాయంపేట సిఐ వెంకట రాజు తూప్రాన్ ఎస్సై గంగరాజు, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ సబ్‌డివిజన్‌కు చెందిన ఎస్ఐలు పాల్గొన్నారు. జ్యువెలరీ షాపుల యజమానులు, పాన్ బ్రోకర్లు, గోల్డ్ వ్యాపారులు బ్యాంకు అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై భద్రతా అంశాలపై అవగాహన పొందారు. కార్యక్రమం చివర్లో పాల్గొన్నవారి సందేహాలను నివృత్తి చేసి, భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులచే సూచనలు ఇచ్చారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ తాము ఒక ప్రొ ఫార్మా రూపొందించామని దానిలో మీ యొక్క వివరాలు మొత్తం తెలుపాలని ఇంకేమైనా వివరాలు ఇస్తామని చెప్పారు. ఇటీవల సైబర్ నేరాలు విస్తృతంగా జరుగుతున్నాయని బాధితులు 1930 కాల్ చేసి చెప్పాలని కోరారు.

# గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్ల కోసం మే 17న ప్రవేశ పరీక్ష

**పటాన్చెరు మే 5 (జనంసాక్షి) :** గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్ యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం మే 17న గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2026, మూడో దశ)ను నిర్వహించనుంది. ఆసక్తి గల అభ్యర్థులు మే 14వ తేదీలోగా విశ్వవిద్యాలయ అధికారక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్లో సమర్పించవచ్చని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా మంగళ వారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. యూజీసీ గుర్తింపుతో పాటు నాక్ ఏం౦ గ్రేడ్ తో అక్రిడిటేషన్ పొందిన స్కూల్ ఆఫ్ సైన్స్ అంతర్ విభాగ విద్య, అధునాతన పరిశోధనలకు ఒక అగ్రగామి కేంద్రంగా ఆవిర్భవించిందన్నారు. ప్రపంచవ్యాప్త అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో, ఆవిష్కరణ, డీప్-టెక్ పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించే ఒక చైతన్యవంతమైన విద్య వాతావరణాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తోందని తెలిపారు.

ఈ స్కూల్ యూజీ స్థాయిలో నాలుగు సంవత్సరాల నిడివి గల బీఎస్సీ కోర్సులను అందిస్తోందన్నారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ లో (ఆనర్స్) కోర్సులతో పాటు, మేనేజ్ మెంట్, సోషల్ సైన్సెస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ఫ్లెక్సిబుల్ మైనర్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రెండు ప్రధాన వృత్తిపరమైన కోర్సులను కూడా అందజేస్తున్నామన్నారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కాగ్నిటివ్ సిస్టమ్స్ (మూడేళ్ల కోర్సు) కంప్యూటింగ్, కాగ్నిటివ్ సైన్సెస్ ను మిళితం చేసే బహుళ విషయక కోర్సని, ఇది కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో పరిశ్రమ డిమాండ్ కు అనుగుణంగా రూపొందించినట్టు తెలిపారు. ఐదేళ్ల నిడివి గల బి-ఆప్టోమెట్రీ కోర్సును ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో అందిస్తున్నామని, బలమైన క్లినికల్ శిక్షణ, ఉపాధి అవకాశాలతో నైపుణ్యం కలిగిన నేత్ర సంరక్షణ నిపుణులను తయారు చేస్తున్నామన్నారు. ఇక, పీజీ స్థాయిలో, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ (అనలిటికల్, ఆర్గానిక్, ఫార్మాస్యూటికల్ స్పెషలైజేషన్లు), డేటా సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ (మెటీరియల్ సైన్స్)లో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. ఫెలోషిప్ మద్దతుతో కూడిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. కోర్సులు కూడా పలు విభాగాలలో అందుబాటులో ఉన్నాయన్నారు.

**భవిష్యత్తు-కేంద్రీకృత :** పాఠ్యప్రణాళికను డాక్టర్ రెజా వివరిస్తూ, ప్రపంచ పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి డేటా సైన్స్, క్వాంటం సైన్స్ వంటి అధునాతన రంగాలను ఆయా కోర్సులలో పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ప్రారంభ దశలోనే పరిశోధన అనుభవాన్ని, రెండో ఏడాది నుంచే ఇంటర్న్ షిప్, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులతో ముఖాముఖితో ప్రయోజనం పొందుతారన్నారు. ఐఐటీ, సీఎస్ఐఆర్, బాబా అణు పరిశోధనా సంస్థ, డీఆర్డీవో వంటి ప్రముఖ సంస్థలతో పాటు డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో బలమైన సహకారాలను కొనసాగిస్తూ, పటిష్టమైన పరిశోధనా అవకాశాలను, ప్రాంగణ నియామకాలను అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పులు)ను అందిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటయ్యే స్కోరుతో నేరుగా మే 17న వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**జహీరాబాద్, మే 5 (జనంసాక్షి) :**

జహీరాబాద్ పస్తాపూర్ బైపాస్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో ఇద్దరు మృతి చెందారు.ఈరోజు తెల్లవారుఝామున పస్తాపూర్ బైపాస్ పై ఒక టాటా ఏసీ ట్రాలీనిలబడి ఉండగా వెనకాల నుండి మహారాష్ట్రలోని తుల్జాపూర్ నుండి హైదరాబాద్‌కు వస్తున్న కార్ డీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదం జరిగిన సమయం లో కారులో ఆర్గురు ఉన్నారు. అందులో ఇద్దరు పిల్లలు ఉన్నారు

గాయపడ్డ వారిని జహీరాబాద్ ప్రభుత్వ అస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతి చెందారు.ఒకరికి తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ కు తరలించారు. మిగిలిన ముగ్గురికి సాధారణ గాయాలు అయ్యాయి.మృతులను సేడం కు చెందిన రోహిత్, రంగారెడ్డి జిల్లాలోని కేసారం గ్రామానికి చెందిన కాసుల మహేష్ గౌడ్




లు గా గుర్తించారు. చనిపోయిన ఇద్దరి మృత దేహాలను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ కి తరలించారు. జహీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిభాసుమాలు.. పల్లెటూరి పిల్లలు..!

**- అమ్మాయిలే .. అదరగొట్టారు**
**- 19 మంది విద్యార్థులకు 550 పైన మార్కులు**
**- జిల్లాస్థాయిలో ర్యాంక్ సాధించిన వర్షిత**
**- ప్రతిభ చాటిన మల్కాపూర్ పాఠశాల విద్యార్థులు**
**- అభినందించిన కలెక్టర్ ప్రతీక్ జైన్**
**- విద్యార్థులను సత్కరించిన టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి , మే 5 (జనంసాక్షి) :** పదవ తరగతి ఫలితాలలో పేదింటి విద్యార్థులు సత్తాచాటారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకు న్నారు. పట్టుదల పెంచుకున్నారు. ఉపాధ్యాయుల సూచనలు పాటించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివారు.. మెరుగైన ఫలితాలు సాధించాలనుకున్నారు. ఆ దిశగా పక్కా ప్రణాళిక రూపొందించుకున్నారు. పది పరీక్షలతో ప్రతిభ చూపారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. జిల్లాస్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా ఇది అని చాటారు. శభాష్ అనిపించుకున్నారు. ఉపాధ్యాయుల, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ర్యాంకులు సాధించారు. సంగారెడ్డి జిల్లాలోని మల్కాపూర్ పాఠశాల విద్యార్థిని వర్షిత 594 మార్కులు సాధించి శభాష్ అనిపించుకుంది.

**19 మంది విద్యార్థులకు 550 పైన మార్కులు.......**

కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 19 మంది విద్యార్థులు 550 నుంచి 594 మార్కులు సాధించి సత్తా చాటారు. విద్యార్థిని ఎ. వర్షిత 594 ,కె. మౌనిక 592 ,ఎన్. ధనలక్ష్మి 588 , మల్లేశ్వరి 581, మనీష్ 505 , కావ్య 584 , సాయిబాను 582 , అరవింద్ 576 , అమూల్య 570 , వైష్ణవి 567, గౌతమి 565, అక్షిత 563, టి అక్షిత 562 , పవిత్ర 560, భాను ప్రసాద్ 558, భార్గవి 55 5 , దివ్య 554 , ప్రవళిక 552 , వైష్ణవి 550 మార్కులు సాధించి ప్రశంసలు పొందారు.

**విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస..........**

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మల్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రశంసించారు. 594 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచిన వర్షితను , 592 మార్కులు సాధించిన మౌనికను , 588 మార్కులు సాధించిన ధనలక్ష్మిని అభినందిస్తూ ఇలాగే ప్రతిభ కనబరుస్తూ పై చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులను సత్కరించారు.

**విద్యార్థులకు నగదు బహుమతి...............**

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. మల్కాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్ , ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ జిల్లా టాపర్ గా నిలిచిన వర్షితకు రూ. 10 వేలు, మౌనికకు 5 వేలు నగదు బహుమతి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ... ఈసారి కూడా విద్యార్థినులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు.



చదువులు మానేయకుండా ఇలాగే పై చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించేలా కష్టపడాలని విద్యార్థులకు సూచించారు . విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసి జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులను అభినందించారు.

**అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణిత............**

మండల విద్యాధికారి దశరథ్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మండలం లోని మల్కాపూర్ , తొగర్పల్లి , అనంతసాగర్, తెర్పోల్ , కొండాపూర్, మారేపల్లి , మల్లెపల్లి , గొల్లపల్లి, సి కోనాపూర్ , గంగారం , కేజీబీవీ , టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక



మార్కులు సాధించడం జరిగిందన్నారు. ప్రత్యేకత తరగతుల ద్వారా బోధన అందించి మండల వ్యాప్తంగా వంద శాతం ఉత్తీర్ణిత సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను, అలాగే జిల్లా టాపర్‌గా నిలిచిన మల్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి ని ఎంఈఓ దశరథ్ అభినందించారు.

# అటవీ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

**- ఈకో సెన్సిటివ్, సైలెంట్ జోన్ల రక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**
**- నల్లమల్ల గ్రామాల పునరావాసం వేగవంతం**
**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**అచ్చంపేట మే 5 (జనంసాక్షి) :** వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని అటవీ ప్రాంత భూముల సంరక్షణ,ఈకో సెన్సిటివ్ జోన్స్, చెంచులకు కల్పించే పునరావాస గ్రామాల అభివృద్ధి పనులపై, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ భూముల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, అక్రమ ఆక్రమణలను నివారించే విధానాలు, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడే కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

అటవీ భూముల సర్వే, సరిహద్దుల గుర్తింపు, భూముల రికార్డుల నవీకరణ వంటి అంశాలపై రెవిన్యూ అటవీ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, అటవీ వనరులను సంరక్షించడంలో స్థానికుల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అక్రమంగా చెట్లను నరికే చర్యలపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అధికారులు హెచ్చరించారు. ఈకో




సెన్సిటివ్ జోన్స్ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అటవీ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు, తవ్వకాలు, చెట్ల నరికివేత వంటి చర్యలను కట్టడి చేయాలని, రెవెన్యూ, పోలీసు, అటవీ సంబంధిత శాఖలు సమన్వయం తో పనిచేసి, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈకో సెన్సిటివ్ జోన్స్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు పర్యావరణ నియమాలను తప్పనిసరిగా పాటించా లని, అవసరమైన అనుమతులు లేకుండా ఎలాంటి పనులు ప్రారంభించకూడదని, ఎకో సెన్సిటివ్ జోన్ మరియు సైలెంట్ జోన్ల ఏర్పాట్లపై నివేదికల సమర్పణపై జిల్లా కలెక్టర్ పోలీసు, రెవెన్యూ, అటవీశాఖల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి తరలించే 4 గ్రామాల ప్రజల కోసం పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామంలో ఏర్పాటు చేయనున్న పునరావాస గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముందుగా ఆర్డిఓ, అటవీ అధికారులు స్థానిక ఎమ్మార్వో ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి పనులకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయాలని, పునరావాస గ్రామాల్లో పాఠశాల, అంగన్వాడి, సీసీ రోడ్లు డ్రైనేజీ , విద్యుత్ అవసరాల వ్యవస్థ నిర్మాణాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అక్కడ మెరుగైన వసతులు కల్పించి వారు ఇండ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీశాఖ, రెవిన్యూ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ ఈ విజయ్ కుమార్, మిషన్ భగీరథ అధికారులు కొల్లాపూర్ అచ్చంపేట ఆర్డీవోలు ఎమ్మార్వోలు అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన రామచంద్రమ్ ను సన్మానించిన ఎస్సై శివానందం



**చిన్నశంకరంపేట మే 5 (జనంసాక్షి) :** అంబేద్కర్ సంఘం నేషనల్ అవార్డుకు ఎంపికైన అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రం ఎస్సై శివానందం మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాధ్యత రహితంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బందెల సాయిలు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గపతి, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సత్తయ్య, మెదక్ కాన్స్టెన్సీ ఇంచార్జి కర్ణ సాయిలు, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి బందెల సుధాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు జనార్ధన్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన డి.ఎస్.పి గిరిబాబును కలిసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల, మే 6 (జనంసాక్షి) :** వనపర్తి నూతన డి.ఎస్.పి గా నియమితులైన గిరిబాబు ను జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్, మల్లేష్ యాదవ్, మామిల్లపల్లి సునీల్ రెడ్డి, మర్యాదపురకంగా కలిసి శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ గిరిబాబు నిజాయితీ గల అధికారి అని, గతంలో దేవరకొండ డి.ఎస్.పి గా అక్కడి ప్రజలకు ఎంతో సేవ చేసారని గుర్తు చేశారు. వనపర్తి జిల్లా కు డి.ఎస్.పి గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరం అన్నారు.శాంతి భద్రతలను కాపాడడంలో నిష్ణాతుడు అని అన్నారు.